క్లుప్తంగా

అధికారులపై దాడి అమానుషం

తహసీల్దార్ ముంతాజ్



నిరసన వ్యక్తంచేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

కడ్తాల్: 'అధికారులపై దాడి అమానుషం. ఇలాంటి ఘటనల వలన ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు' అని తహసీల్దార్ ముంతాజ్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఇతర రెవెన్యూ అధికారులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ గురువారం రెవెన్యూ ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. నిరసన కార్యక్రమంలో ఆర్ఐ రాజు, వహేద్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్లు రాధిక, విజేందర్, శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

అధికార పార్టీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారితో కాంగ్రెస్ నాయకులు

యాచారం: అధికార పార్టీ కాంగ్రెస్‌లో పలువురు చేరారు. మండల పరిధి నల్లవెల్లి గ్రామానికి చెందిన పలు పార్టీలకు చెందిన 15 మంది గురువారం ఎంపీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మీపతిగౌడ్, సీనియర్ నాయకుడు అశోక్‌గౌడ్ సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ పని అయిపోయిందని, కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు.

ఆర్థిక సహాయం



మృతుడి భార్యకు నగదు అందజేస్తున్న చైర్మన్ భరత్‌కుమార్

అబ్దుల్లాపూర్‌మెట్: మండల కేంద్రంలోని బాటసింగారం రైతు సేవా సహకార సంఘం సభ్యుడు, అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామానికి చెందిన మహ్మద్ బాబుఖాన్ ఇటీవల మృతిచెందాడు. దీంతో సంఘం తరఫున బాధిత కుటుంబానికి అందజేసే రూ.25వేల ఆర్థిక సహాయాన్ని గురువారం సంఘం చైర్మన్ చేగూరి భరత్‌కుమార్ సంఘం కార్యాలయంలో మృతుడి భార్య రసూల్‌బేగానికి అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ బాలనర్సమ్మ, మేనేజర్ ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



వీధి దీపాలతో కాంగ్రెస్ నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ అన్నారు. మండల పరిధి తులేకలాన్ గ్రామంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నిధులతో, పట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సిఫారసు మేరకు వీధి దీపాలు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతుందని, దశలవారీగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు సత్తు శశాంక్‌రెడ్డి, మల్లేశ్, కృష్ణ, మహేందర్, తిరుమల్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, మైసయ్య, బుగ్గరాములు, తేజ, మహేందర్, సాయి, బన్నీ, సిద్దు, మల్లేశ్, కారోబార్ యాదయ్య పాల్గొన్నారు.

కులగణను పారదర్శకంగా నిర్వహించాలి

తుక్కుగూడ: కులగణనను పారదర్శకంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ వాణి ఎన్యుమరేటర్లకు సూచించారు. గురువారం పుర పరిధి దేవేందర్‌నగర్ కాలనీలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పుర ప్రజల నుంచి సర్వేకు మంచి స్పందన లభిస్తుందన్నారు. సమగ్ర సర్వేతో అందరికీ న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరించి, సిబ్బందికి పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారు. మేనేజర్ పర్వతాలు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్, మల్లేశ్ ఉన్నారు.



ఆమనగల్లు: కేజీబీవీలో ఉపాధ్యాయులుగా విద్యార్థినులు



అబ్దుల్లాపూర్‌మెట్: విద్యార్థులతో ఉపాధ్యాయులు



తలకొండపల్లి: క్రీడాకారులను సన్మానిస్తున్న నేతలు

భవిష్యత్తు మీ చేతుల్లోనే..

చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలి

- విద్యార్థులకు వక్తల సూచన
- క్రీడల్లో రాణించిన చిన్నారులకు జ్ఞాపికలు అందజేత
- ఘనంగా బాలల దినోత్సవం



కడ్తాల్: విద్యార్థులకు ప్లేట్స్ అందజేస్తున్న దశరథ్‌నాయక్, నాయకులు

కడ్తాల్: 'నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు. వారిని అన్ని విధాల తీర్చిదిద్దాల్సిన బాధ్యత గురువులు, తల్లిదండ్రులది' అని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ అన్నారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ట్రస్ట్ ఆధ్వర్యంలో 220 మంది విద్యార్థులకు ఆయన ప్లేట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్ గుప్తా, పాఠశాల ఎస్ఓ అనిత, వైస్ ఎంపీపీ మాజీ సభ్యుడు ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు లక్ష్మణ్‌చారి, నర్సింహ, పాండు, రాంచంద్రయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

సరైన మార్గంలో పయనించి..

తుర్కయంజాల్: విద్యార్థి దశలో సరైన దిశలో ప్రయాణించి, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు, అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ నోముల కృష్ణా గౌడ్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ఆయన దివంగత ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: నేటి బాలలను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ మాజీ సభ్యుడు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు, వెల్జాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడల్లో గెలుపొందిన స్పందన, భవాని, తేజస్విని విద్యార్థినులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ మాజీ సభ్యుడు ముజీబర్ రహ్మాన్, హెచ్‌ఎం నసీం, పీడీ పరమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం

ఆమనగల్లు: బాలల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ఉన్నత ఉద్యోగులుగా వ్యవహరించారు. కలెక్టర్‌గా పూజ, డీఈఓగా శివాని, ఎంఈఓగా శిరీష, జీసీడీఓగా మల్లిక, ప్రత్యేకాధికారిగా హారిక, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. తోటి వారికి పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. ముగింపు కార్యక్రమంలో విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి పద్మజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారమతిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు.. ఉపాధ్యాయులు, డీఈఓ, ఎంఈఓ, కలెక్టర్‌గా వ్యవహరించారు. తోటి వారికి పాఠాలు చెప్పారు. అనంతరం విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎర్రయ, జ్యోతి, మహిపాల్, రమేశ్ రావు, వెంకట్ రాంరెడ్డి, నాగజ్యోతి, నరసింహారెడ్డి, రమేష్, యాదమ్మ, మహేందర్, పరశురాం, కిరణ్ కుమారి, నరసింహారావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సుమలత, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.



తుర్కయంజాల్: బాలల దినోత్సవంలో నోముల కృష్ణాగౌడ్ తదితరులు



ఇబ్రహీంపట్నం: ముకునూర్‌లో విద్యార్థులకు షూస్ అందజేస్తున్న ఎంపీడీఓ వెంకటమ్మ

ఇంటివద్ద కూడా చదివించాలి

యాచారం: పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన చిన్నారులు, ఇంటి వద్ద చదివేలా తల్లితండ్రులు దృష్టి పెట్టాలని నందివనపర్తి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వెంకటరమణ శాస్త్రి సూచించారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన తల్లితండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదో తరగతి పరీక్షలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇంటి వద్ద విద్యార్థులు చదువుకునేలా చూడాలని, పిల్లలకు వాహనాలు, ఫోన్లు ఇవ్వకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం

మానసిక వికాసానికి ఆటలు దోహదం

ఎంఈఓ సత్యనారాయణ



విద్యార్థిని సన్మానిస్తున్న ఎంఈఓ తదితరులు

కడ్తాల్: విద్యార్థుల మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఎంఈఓ సత్యనారాయణ అన్నారు. చదువుతో పాటు ఆటలపై దృష్టి సారించాలని సూచించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధి రావిచేడ్ జెడ్పీహెచ్ఎస్‌లో తొమ్మిదవ తరగతి చదువుతున్న స్రవంతి ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి ఖోఖోలో ద్వితీయ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ఎంఈఓతో పాటు సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాస్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గోపాల్, పాఠశాల చైర్మన్ సువర్ణ తదితరులు అభినందించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడల్లో చిన్నారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఆటల్లో రాణించడం వలన భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఆడి బహుమతి గెలుచుకోవడంతో పాఠశాలకు గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు క్రీడా సామగ్రి కొనుగోలు సహకరించిన దాతలను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సాబేర్, ఉపాధ్యాయులు స్వరూప, అశోక్, సతీశ్, హెలెన్, రమేశ్, వినోద్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి

ఆమనగల్లు: మాజీ ప్రధాని, దివంగత నేత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై రాజీవ్‌చౌరస్తాలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జగన్, నాయకులు శ్రీశైలం, అబ్దుల్ ఖాదర్, మైసయ్య, ప్రసాద్, యాదయ్య, రాజశేఖర్, శ్రీకాంత్, సత్యం, సురేశ్‌నాయక్, అబ్దుల్ ఖరీం , మహేశ్, పరమేశ్, కిషన్‌నాయక్, నర్సింహ, ఫిరోజ్, శివ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ బాటిల్స్ పంపిణీ

ఆమనగల్లు: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం తలకొండపల్లి మండలం రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రముఖ వ్యాపారి మనోహర్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, తపస్ మండల అధ్యక్షుడు మణిపాల్‌రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు

తలకొండపల్లి: తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు ఇమిడి ఉందని ప్రముఖ సంఘసంస్కర్త పాపిశెట్టి రాము అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తున్నారంటే వారి వెనుక ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని తెలిపారు. మండల పరిధి గట్టుప్పలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో పాఠాలు బోధించడానికి, విద్యావలంటీర్‌కు వ్యక్తిగతంగా ప్రతి నెల రూ.3వేల వేతనం అందించేందుకు ఆయన ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాము మాట్లాడుతూ.. విద్యావలంటీర్‌కు ప్రతి నెలా వేతనం అందజేస్తానని తెలిపారు. అనంతరం దాతను నాయకులు, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ రఘు, మాజీ సర్పంచులు జయమ్మ, వెంకటయ్య, శరత్‌చంద్ర, మండల కృష్ణయ్య, రాధాకృష్ణ, నరేష్, ప్రధానోపాధ్యాయుడు రమేష పాల్గొన్నారు.

20న ఉచిత కంటి వైద్యశిబిరం

ఆమనగల్లు: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ నెల 20న ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నామని లయన్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, పీఆర్ఓ పాష ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో కంటిచూపు మందగించిన వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తామని, అవసరమైన వారికి నేత్ర శస్త్రచికిత్స చేయిస్తామని పేర్కొన్నారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు స్వాహా..

- నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలి
- కాంగ్రెస్ నాయకుడు, ఉద్యమకారుడు రామకృష్ణ



ఆమనగల్లు: సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల స్వాహాపై సమగ్ర విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో కల్వకుర్తి నాటి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ వద్ద పీఏగా పనిచేసిన వ్యక్తి.. సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అక్రమంగా డ్రా చేసి, నిధులు దోచేశాడని ఆరోపించారు. ఈ అంశంపై ఈ నెల 13న ముఖ్యమంత్రి ఓఎస్‌డీతో పాటు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గురువారం పట్టణంలో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న వారికి నెలలు గడిచినా చెక్కులు రాలేదని, చెక్కులు మంజూరు అయినప్పటికీ.. బాధితులకు ఇవ్వకుండా వాటిని నాటి ఎమ్మెల్యే పీఏ, అతని బంధువు కలిసి, బోగస్ బ్యాంక్ ఖాతాలను సృష్టించి డ్రా చేసుకున్నారని పేర్కొన్నారు. ఇటీవల పట్టణానికి చెందిన వ్యక్తికి సంబంధించిన రూ.1 లక్ష చెక్కు గత ఏడాది మంజూరు కాగా, దానిని మరో ఖాతా సృష్టించి డ్రా చేసుకున్నారని తెలిపారు. దీనిపై అప్పటి ఎమ్మెల్యే బంధువును నిలదీయగా.. అతనికి రూ.లక్ష నగదు ఇచ్చి, విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డాడని ఆరోపించారు. ఇలాగే అనేక చెక్కులు మాయం చేసి, నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని, విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.



శిథిల భవనాన్ని తొలగించరూ..

అబ్దుల్లాపూర్‌మెట్: దేవాలయ కమిటీకి చెందిన శిథిల భవనాన్ని తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. మండల పరిధి బాటసింగారం గ్రామంలో గాంధీ విగ్రహం వద్ద ఆలయ కమిటీ భవనం వినియోగంలో లేక.. శిథిలావస్థకు చేరింది. విషపూరిత పాములు, ఎలుకలు, పందికొక్కులకు ఆవాసంగా మారింది. ఆ భవనం ఇళ్ల మధ్య ఉండటంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. తమ ఇళ్లల్లోకి విష సర్పాలు వస్తున్నాయని వాపోతున్నారు. సంబంధిత అధికారులు, ఆలయ కమిటీ స్పందించి వెంటనే పురాతన భవనాన్ని కూల్చివేయాలని కోరుతున్నారు. కూల్చివేయని పక్షంలో మరమ్మతులు చేయించి, వినియోగంలోకి తేవాలని పేర్కొంటున్నారు.

ఘనంగా వారోత్సవాలు

కందుకూరు: మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద 71వ సహకార వారోత్సవాలను పురస్కరించుకొని పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, వైస్ చైర్మన్ జి.విజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సహకార స్ఫూర్తితో సభ్యులందరూ అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సురసాని శేఖర్‌రెడ్డి, నర్ల నర్సింహ, సత్తినేని వెంకట్రామిరెడ్డి, సాధ పాండురంగారెడ్డి, మెగావత్ చంద్రునాయక్, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పొట్టి ఆనంద్, సంఘ కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి, సిబ్బంది కాల మహేశ్, శంకరి పర్వతాలు, మంచాల రాకేశ్, మేక కీర్తి, సభ్యులు రవీందర్‌రెడ్డి, శివారెడ్డి ఉన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్



చెక్కు అందజేస్తున్న కేఎల్లార్

మహేశ్వరం: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం గ్రామానికి చెందిన రాజమల్లయ్య ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందాడు. వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా.. రూ.60 వేల చెక్కు మంజూరు అయింది. ఈ మేరకు కేఎల్లార్ గురువారం బాధితుడికి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమన్నారు. ఎవ్వరైనా ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకునేందుకు సీఎం సహాయ నిధికి అర్జీ పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ మాజీ సభ్యుడు జంగారెడ్డి, పీసీసీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు దశరథ, పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్, లక్ష్మీనారాయణ, మురళీధర్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు శివకుమార్, శేఖర్, శశికాంత్‌రెడ్డి పలువురు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సమస్య పరిష్కరించండి

బడంగ్‌పేట్: గుంతలమయమైన రహదారి సమస్యను పరిష్కరించాలని కోరుతూ.. బీజేపీ నాయకులు కమిషనర్ సరస్వతికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధి నాదర్‌గుల్ బస్టాండ్ నుంచి గ్రీన్ హోమ్స్ కాలనీ వరకు రోడ్డు అధ్వానంగా మారిందని, దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు. రోడ్డు మరమ్మతుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు రాంరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ పుల్లారెడ్డి ఉన్నారు.

సర్వేపై అపోహలు వద్దు



యాచారం: వివరాల నమోదు ఫారం పరిశీలిస్తున్న ఎంపీడీఓ



ఆమనగల్లు: వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్ సునీతరెడ్డి

- ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించండి
- ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి

యాచారం: సామాజిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేపై ప్రజలు ఆందోళన, అనుమానాలు పెట్టుకోవద్దని ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి అన్నారు. ఎన్యుమరేటర్లకు సమగ్ర సమాచారం అందించి సహకరించాలని కోరారు. మండల పరిధి మంతన్‌గౌరెల్లి, కేసీతండా గ్రామ పంచాయతీల్లో గురువారం సమగ్ర సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొనసాగుతోంది. మండల పరిధి శంకరకొండతండా, సామాయిపల్లితండాల్లో సర్వే ప్రక్రియను ఎంపీడీఓ కుసుమమాధురి, పట్టణంలో మున్సిపల్ కమిషనర్ వసంత పరిశీలించారు. ఎన్యుమరేటర్లకు సలహాలు, సూచనలు ఇచ్చారు.

మడిగలను నిరుద్యోగులకు కేటాయించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నిరుద్యోగులు, చిరు వ్యాపారులు

కడ్తాల్: తెలంగాణ పాడి పరిశ్రామిభివృద్ధి సహకార సమాఖ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ మడిగలను చిరువ్యాపారులు, నిరుద్యోగులు, పాడి రైతులకు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ ముంతాజ్, పాలశీతలీకరణ కేంద్రం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుకాణ కేటాయింపులకు సంబంధించి అప్లికేషన్‌కు రూ.1500, డీడీ రూ.20 వేలు, నెలసరి అద్దె, జీఎస్టీ కలుపుకొని రూ.11,800 నెలసరి మినిమం అద్దె పరిమితి లేకపోవడం, రెండు సంవత్సరాల అద్దె ముందుగా చెల్లించడం వంటి నియామవళిని సవరించాలని ఆయన కోరారు. లక్కీడీప్ ద్వారా స్థానిక చిరువ్యాపారులు, నిరుద్యోగ యువత, పాడి రైతులను ఎంపిక చేయాలన్నారు. దుకాణ సముదాయం టెండర్‌కు సంబంధించి అత్యధికులకు తెలియదని, టెండర్ గడువును పొడగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిరు వ్యాపారులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ 43వ డివిజన్ ఓంకార్‌నగర్ కాలనీలో రూ.25 లక్షలతో సీసీరోడ్డు పనులను గురువారం కార్పొరేటర్ గజ్జెల రాంచందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, నాయకులు శ్రీశైలం, యాదగిరిగౌడ్, భాస్కర్, బొడ్డు సత్తయ్య, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి,
జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
బి. కిరణ్‌కుమార్
9912220386